TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 36 | గురువారం, మే 16, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## 'గర్జనకు సిద్ధం'..

### బైడెన్ సవాలును స్వీకరించిన ట్రంప్!



2లో...

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల పోరు రసవత్తరంగా సాగే అవకాశం కనబడుతోంది. ముఖ్యంగా ఎన్నికల ముందు జరిగే చర్చలపై డెమొక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో యూఎస్ ఎలక్షన్ డిబేట్స్ కమిషన్ నిర్వహించే చర్చలకు దూరంగా ఉన్న అధ్యక్షుడు జో బైడెన్ టెలివిజన్ వేదికగా చర్చలకు మాత్రం తాను సిద్ధమేనని ప్రకటించారు. ఈ సవాలును స్వీకరించిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గర్జించేందుకు తాను సిద్ధమంటూ సోషల్ మీడియాలో పేర్కొనడం అగ్రరాజ్యంలో ఎన్నికల వేడిని మరింత రాజేసింది. '2020లో రెండు చర్చల్లో డొనాల్డ్ ట్రంప్ నా ముందు ఓడిపోయారు.

## తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష..

- హైదరాబాద్‌లో ఏపీ ఆధీనంలో ఉన్న భవనాల స్వాధీనానికి సీఎం రేవంత్ ఆదేశం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో పాటు ధాన్యం కొనుగోలు, వ్యవసాయంపై సమీక్ష
- నిన్నటి వరకు ఎన్నికల బిజీలో ముఖ్యమంత్రి
- ఎక్కడా తాగునీరు సమస్యలు తలెత్తకూడదని అధికారులకు ఆదేశం



2లో...


## కేజ్రీవాల్ తిరిగి జైలుకు

# వెళ్లవలసిందే



2లో...

- కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చిన న్యాయమూర్తులు ఆలోచించాలి: అమిత్ షా
- కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై మాత్రమే వచ్చారని... తిరిగి జైలుకు వెళ్లవలసిందేనన్న అమిత్ షా
- కేజ్రీవాల్ వ్యాఖ్యలను తప్పుబట్టిన అమిత్ షా



2లో...

## ఆ రోజు ముస్లిం స్నేహితులే అన్నం పెట్టేవారు: మోదీ



2లో...

## ఇండియా కూటమికి బయటి నుంచి మద్దతిస్తాం : మమతా బెనర్జీ

## సైలెంట్ ఓటింగ్ భారాసకే అనుకూలం: కేటీఆర్




హైదరాబాద్, మే, 15 : లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో భారాస అభ్యర్థులే విజయం సాధిస్తారని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆ ర్ ధీమా వ్యక్తం చేశారు.ఎంపీ అభ్యర్థులు, వివిధ జిల్లాల నేతలతో ఆయన సమీక్ష నిర్వహిం చారు. తమ నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిని ఈ సందర్భంగా నేతలు కేటీఆర్‌కు వివరించారు. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా జరగడం వల్ల ఫలితాలు భారాసకే అనుకూలంగా ఉంటాయని పలు సర్వే సంస్థలు చెప్పినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సుయాత్ర తర్వాత క్షేత్రస్థాయిలో మార్పు వచ్చిందన్నారు. మెదక్, నాగర్ కర్నూల్, సికింద్రాబాద్, మల్కాజిగిరి,కరీంనగర్, ఖమ్మం స్థానాల్లో గెలుపు ఖాయమని చెప్పారు. ఒక్కనల్గొండలో మాత్రమే కా ంగ్రెస్ గెలిచే అవకాశం ఉందని అన్నారు. పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ విపరీతంగా డబ్బులు పంచిందని ఆరోపించారు. తాను సిరిసిల్లలో ఐ దుసార్లు గెలిచినా ఒక్కసారి కూడా డబ్బులు పంచలేదని పేర్కొన్నారు.



## స్లొవేకియా ప్రధానిపై కాల్పులు..

హాండ్లోవా: స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికోపై ఓ దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలించారు. హాండ్లోవాలో కేబినెట్ మీటింగ్‌లో పాల్గొని తిరిగివస్తుండగా ఓ దుండగుడు కాల్పులు జరిపినట్లు సమాచారం. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనను ఆ దేశ అధ్యక్షుడు జుజానా కాపుటోవా తీవ్రంగా ఖండించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## తెలంగాణలో నాలుగు రోజులు వెల్లడించిన వాతావరణ శాఖ

హైదరాబాద్,మే, 15: తెలంగాణలో రాగల నాలుగు పాటు వర్షాలు కురిసే అవ కాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరు పులు, ఈదురుగాలులతో వర్షాలు సూచనలున్నాయని వివరించింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్ సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ.. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం రోజున ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, ములుగు,కొత్తగూడెం,ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట,భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూ బ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. అలాగే,19, 20న తేదీల్లోనూ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఇదిలా ఉండగా.. బుధవారం కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిజామాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైంది.

## నాలుగు దశలు దాటాక ఇండియా కూటమి బలపడింది: ఖర్గే

ఢిల్లీ,మే,15: నాలుగు దశల ఎన్నికలు ముగిసేసరికి విపక్ష ఇండియా కూటమి బాగా బలప డిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి ఆయన లఖ్‌నవూలో జరిగిన విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి అధికారంలోకి వస్తే ప్రతీ పేదవాడికి 10కిలోల రేషన్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. "నాల ుగు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. ఇండియా కూటమి చాలా బలపడింది. జూన్ 4వ తేదీన ప్రజలు మోదీని సాగనంపేందుకు




సిద్ధమయ్యారు. మా కూటమే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఈ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. మీ భావజాలానికి తగిన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం ఎక్కడుంది. ఎవరైనా పెద్ద భాజపా నాయకుడు పోటీ చేస్తుంటే.. ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్ వేయకుండా అడ్డుకొంటున్నారు.

## సీఏఏ అమల్లోకి వచ్చాక తొలిసారి 14 మందికి భారత పౌరసత్వం

దిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం 'పౌరసత్వ సవరణ చట్టం-2019' అమలు ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నవారికి తొలి విడతలో 14 మందికి భారత పౌరసత్వం మంజూరు చేసి ంది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్ భల్లా దిల్లీలో వారి కి సీఏఏ కింద జారీ అయిన పౌరసత్వ సర్టిఫికెట్లను అందజేశారు. దేశంలో సీఏ ఏ అమలుపై ఈ ఏడాది మార్చిలో కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన వి షయం తెలిసిందే. 2019 డిసెంబర్‌లో ప్రతిపక్షాల తీవ్ర నిరసనల మధ్య సీఏఏ చట్టం -2019 పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందగా.. దీనికి రాష్ట్రపతి సమ్మతికూడా లభించింది. సీఏఏ చట్టం ప్రకారం.. పాకిస్థాన్,బంగ్లాదేశ్, అఫ్గానిస్థా న్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరమే భారత పౌరసత్వాన్ని ఇచ్చేలా కేంద్రం నిబంధనల్ని రూపొందించి ంది.




## 'కడుపులో పిండానికీ జీవించే హక్కు': సుప్రీంకోర్టు



ఢిల్లీ,మే,15: నెలలు నిండుతోన్న గర్భాన్ని తొలగించే అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉందని స్పష్టం చేసింది. 27వారాల గర్భాన్ని తొలగించాలంటూ 20 ఏళ్ల అవివా హిత చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన న్యాయస్థానం ఇలా స్పందించింది. 'గర్భం దాల్చి ఏడు నెలలు పూర్తికావొస్తోంది.

చిన్నారి మనుగడ మాటేమిటీ? ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తారు? తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉంది.దాని గురించి ఏం చెబుతారు?'మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారం.. పిండంతోపాటు తల్లి కూడా పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆ గర్భాన్ని కొనసాగించేందుకు మహిళకు ఎటువంటి ప్రమాదం లేదు. గర్భవిచ్ఛిత్తికి నైతికంగా, చట్టపరంగా అనుమతి లేదు.

**పిండం గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చెబుతుంది!**

అంతకుముందు మహిళ తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు కేవలంతల్లి గురించే చెబుతోందన్నారు. బిడ్డ క డుపులో ఉన్నందున.. డెలివరీఅయ్యేవరకు అది తల్లి హక్కు అవుతుందన్నారు. తనక్లయింటు నీట్ పరీక్షకు సిద్ధమవుతున్నారని.. తీవ్ర మానసిక వేదనతో బయ టకు కూడా రాలేకపోతున్నారని అన్నారు.

# ‘గర్జనకు సిద్ధం’...

## బైడెన్ సవాలును స్వీకరించిన ట్రంప్!

మొదటి పేజీ తరువాయి

అప్పటి నుంచి అతను చర్చకు రాలేదు. ఇప్పుడు మాత్రం చర్చకు సిద్ధమంటూ ప్రకటనలు చేస్తున్నారు. అలాగే కావివ్వండి మిత్రమా! తేదీలు ఫిక్స్ చేయండి. బుధవారాల్లో మీకు (ట్రంప్) ఖాళీగా ఉంటుందని తెలిసింది. కేవలం ఒకటి కాదు, రెండు చర్చలకు సిద్ధం’ అంటూ అధ్యక్షుడు జో బైడెన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఎంతోకాలంగా చర్చకు పిలుపునిస్తున్న ట్రంప్.. అధ్యక్షుడు బైడెన్ సవాలును స్వీకరిస్తున్నానని చెప్పారు. గర్జించేందుకు తాను సిద్ధమంటూ సొంత సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. జూన్, సెప్టెంబర్‌లో ప్రతిపాదించిన రెండు చర్చలకు తాను రెడీ అని అన్నారు. చర్చల్లో పాల్గొన్న అత్యంత అసమర్థ వ్యక్తి అని బైడెన్‌ను ఉద్దేశిస్తూ ఘాటుగా వ్యాఖ్యానించిన మాజీ అధ్యక్షుడు..

ఇందుకు భారీ వేదికను ఏర్పాటు చేయాలన్నారు. యూఎస్ ఎలక్షన్ డిబేట్స్ కమిషన్ నిర్వహించే చర్చలకు అధ్యక్షుడు జో బైడెన్ దూరంగా ఉంటున్నారు. సెప్టెంబర్, అక్టోబర్‌లలో ప్రతిపాదిత చర్చలను తిరస్కరిస్తున్నట్లు బైడెన్ కార్యాలయం ఇటీవల ప్రకటించింది. కమిషన్‌కు బదులు.. మీడియా సంస్థలు ఏర్పాటు చేసే చర్చలకు సిద్ధమంటూ బైడెన్ ప్రకటించడం గమనార్హం. ఇందుకు ట్రంప్‌కూడా సై అనడంతో అమెరికాలో అధ్యక్ష ఎన్నికల పోరు రసవత్తరంగా మారనుంది.



# ఇండియా కూటమికి బయటి నుంచి మద్దతిస్తాం: మమతా బెనర్జీ




మొదటి పేజీ తరువాయి

కోల్‌కతా: ఎన్నికల అనంతరం ఇండియా కూటమి అధికారంలోకి వస్తే దానికి బయటినుంచి మద్దతిస్తానని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఎన్నికల్లో సీట్ల పంపకాలపై కాంగ్రెస్‌తో విభేదాలు తలెత్తడంతో ఇండియా కూటమికి కొంతకాలంగా దీదీ దూరంగా ఉన్నారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ “మేము ఇండియా కూటమికి బయటినుంచే అన్నివిధాలుగా సాయం చేస్తాం. మా నాయకత్వం అందిస్తాం. బెంగాల్‌లో మేము ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తాం. దీనివల్ల ఏ ఒక్క తల్లీ, చెల్లీ సమస్యలను ఎదుర్కోరు.

100 రోజుల ఉద్యోగ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నవారు ఇబ్బందులకు గురికారు ‘’ అని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అధీర్ చౌదరి నేతృత్వంలోని సీపీఎం, బెంగాల్ కాంగ్రెస్ ఇండియా కూటమితో లేవని, అవి భాజపాతో జత కట్టాయని దీదీ మండిపడ్డారు. దేశంలోని 70 శాతం సీట్లకు ఎన్నికలు పూర్తికాగా మరో మూడు రౌండ్ల ఎన్నికలు మిగిలిఉన్నాయి. కాగా బెంగాల్‌లో ప్రతీ దశలోనూ ఓటింగ్ జరుగుతుంది. అధికార భాజపా దక్షిణాది నుంచి 370 స్థానాల్లో విజయం సాధించాలని చూస్తోంది. ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని 42 లోక్‌సభ స్థానాలపై దృష్టి సారించారు.

# ఆ రోజు ముస్లిం స్నేహితులే అన్నం పెట్టేవారు: మోదీ


**మొదటి పేజీ తరువాయి**



వారణాసి, మే, 15 : తన వ్యాఖ్యలు పేదవారి అవస్థల గురించి మాత్రమేనని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. తన వ్యాఖ్యలను ముస్లిం సమాజం గురించి అంటూ వక్రీకరించి జరిపిన దుష్ప్రచారంపై ఆశ్చర్యపోయానన్నారు. చిన్నప్పుడు తమ ఇంట్లో ఈద్ పండగను కూడా నిర్వహించేవారమని ‘న్యూస్ 18’కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. “నేను ఓటు బ్యాంకు రాజకీయాలు చేయను. సబ్‌కా సాథ్-సబ్‌కా వికాస్‌ను బలంగా నమ్ముతాను. నా మాటలపై జరిగిన దుష్ప్రచారం చూసి షాక్ అయ్యాను. ఎక్కువమంది పిల్లలు గురించి మాట్లాడినప్పుడు అది ముస్లింల గురించి అని ఎవరు చెప్పారు..? పేద కుటుంబాల్లోనూ ఇదే పరిస్థితి. కొన్ని కుటుంబాల్లో వారి సామాజిక పరిస్థితితో సంబంధం లేకుండా అధిక సంతానం ఉంది. అది ఏ వర్గం అని నేను ప్రస్తావించలేదు. చూసుకోగలిగినంతమంది సంతానాన్నే కనాలి కానీ..వారిని ప్రభుత్వం చూసుకునే పరిస్థితి ఉండకూడదని మాత్రమే చెప్పాను” అంటూ మోదీ స్పష్టత ఇచ్చారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు మోదీ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. తన ప్రత్యర్థులు ముస్లిం వర్గంలో తన ప్రతిష్ఠను దెబ్బతీశారని దుయ్యబట్టారు. “చిన్నప్పుడు మా ఇంటి చుట్టుపక్కల ఎన్నో ముస్లిం కుటుంబాలు ఉండేవి. మా ఇంట్లో కూడా మిగతా పండగలతో పాటు ఈద్ కూడా నిర్వహించేవాళ్లం. ఈద్ రోజున మా ఇంట్లో వంట చేసుకునేవాళ్లం కాదు. ఆ వర్గానికి చెందిన కుటుంబాలే మాకు ఆహారం తెచ్చిఇచ్చేవి. అలాగే మొహర్రంలోనూ భాగమయ్యేవాళ్లం. అలాంటి ప్రపంచంలో నేను పెరిగాను. నా స్నేహితుల్లో చాలా మంది ముస్లింలు ఉన్నారు”

అని వెల్లడించారు. అలాగే ఈ ఎన్నికల్లో ఆ వర్గం నుంచి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించగా..ఈ దేశ ప్రజలు తనకు ఓటు వేస్తారని సమాధానం ఇచ్చారు. హిందూ-ముస్లిం అంటూ తేడా చూపడం ప్రారంభించిన రోజు.. ప్రజాజీవితంలో ఉండే అర్హత తనకు ఉండదన్నారు. అలాంటి తేడా ఎన్నటికీ చూపనంటూ ప్రతిజ్ఞ చేశారు. కొద్దిరోజుల క్రితం రాజస్థాన్‌లో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశం అయ్యాయి. “ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా ‘పునఃపంపిణీ’ చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు. మీ ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉందా? అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలను కూడా వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా?” అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీశాయి.

# పట్టభద్రులు..ఎవరికి పట్టం కట్టేనో...




వరంగల్, :గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై మూడు ప్రధాన పార్టీలు ఫోకస్ పెట్టాయి. గత ఎన్నికల్లో ఇండిపెండెంట్ గా, ఈసారి అధికార పార్టీ నుంచి బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న ఇప్పటికే ప్రచారాలు మొదలుపెట్టారు. జిల్లాల వారీగా టెలీ కాన్ఫరెన్సులు నిర్వహిస్తూ గ్రాడ్యుయేట్ల ఓపీనియన్స్ తెలుసుకుంటున్నారు. వారితో ఇంటరాక్ట్ అయ్యే ప్రయత్నం చేస్తున్నారు.ఇక బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి కూడా తనవంతుగా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆయనకు కొంత పట్టు ఉండగా.. ఎక్కువ ఓటర్లున్న ఖమ్మం, నల్గొండ జిల్లాలపై ఫోకస్ పెట్టారు. ఇక బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ఇంకా ప్రచారం మొదలు పెట్టలేదు.గ్రాడ్యుయేట్ ఎన్నికల్లోనైనా గెలిచి ఉనికిని చాటుకోవాలని బీఆర్ఎస్ భావిస్తుండగా.. బీజేపీలో కూడా అదే భావన వ్యక్తమవుతోంది. అధికార పార్టీ అయిన కాంగ్రెస్ లో కొంత జోష్ కనిపిస్తుండగా.. పట్టభద్రులు ఎటువైపు మొగ్గుచూపుతారో చూడాలి.పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి బరిలో నిలవగా.. బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మరోసారి అధిష్ఠానం అవకాశం కల్పించింది.హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం దామెరకు చెందిన ఆయన 2021లో జరిగిన ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి.. జనగామ ఎమ్మెల్యేగా గెలిచి రాజీనామా చేయడంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కాగా.. ఉప ఎన్నికకు మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో గ్రాడ్యుయేట్ పోరు హోరాహోరీగా సాగనుంది.ఇప్పటికే కాంగ్రెస్ తరఫున తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి నామినేషన్ వేయగా.. గురువారం బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు.వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 మార్చిలో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు, ఇండిపెండెంట్లు అందరూ కలిపి మొత్తంగా 76 మంది బరిలో నిలిచారు.మొత్తంగా 5,05,565 మంది ఓట్లు ఉండగా.. అందులో 3,87,969 ఓట్లు పోలయ్యాయి.

## తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణ సచివాలయంలో అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి ఈ సమీక్షకు హాజరయ్యారు. ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చించారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై చర్చించేందుకు ఈ నెల 18న తెలంగాణ మంత్రి మండలి భేటీ కావాలని నిర్ణయించారు. ఆ మేరకు ఉద్యోగులు, ఆస్తులు, అప్పుల విభజనపై నివేదిక ఇవ్వాలని సీఎం.. అధికారులను ఆదేశించారు. పెండింగ్ అంశాల పరిష్కారానికి కార్యాచరణ తయారు చేయాలని సూచించారు. రెండు రాష్ట్రాల సయోధ్యతో ఉద్యోగుల బదిలీ సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. పీటముడి అంశాలపై రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేలా కార్యాచరణ ఉండాలని చెప్పారు. జూన్ 2 తర్వాత ఏపీ ఆధీనంలో ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌజ్ వంటి భవనాలను స్వాధీనం చేసుకోవడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై బుధవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో పాటు ధాన్యం కొనుగోలు, వ్యవసాయంపై సమీక్ష నిర్వహించారు. నిన్నటి వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల బిజీలో ఉన్నారు. ఈరోజు పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి నిరాకరిస్తున్న నేపథ్యంలో ఈ అంశంపై చర్చించారు. ఎక్కడా తాగునీరు సమస్యలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు.

# కేజ్రీవాల్ తిరిగి జైలుకు వెళ్లవలసిందే



మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన మధ్యంతర బెయిల్‌ను ఎలా దుర్వినియోగం చేస్తున్నారో బెయిల్ ఇచ్చిన న్యాయమూర్తులు ఆలోచించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఆయన మధ్యంతర బెయిల్‌పై మాత్రమే వచ్చారని... తిరిగి జైలుకు వెళ్లవలసిందే అన్నారు. అమిత్ షా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వీలుకల్పిస్తూ సుప్రీంకోర్టు జూన్ 1 వరకు కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసింది. సుప్రీంకోర్టు తీర్పు అసాధారణంగా కనిపిస్తోందన్నారు.

లోక్ సభ ఎన్నికల్లో ఆమ్‌అద్మీ పార్టీ, కూటమి విజయం సాధిస్తే తాను మళ్లీ జైలుకు వెళ్లవలసిన అవసరం రాదని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా తప్పుబట్టారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలు కోర్టు ధిక్కారమే అవుతుందన్నారు. ఏదైనా కేసులో దోషులుగా ఉన్నవారు విజయం సాధిస్తే... దోషులుగా తేలిన వారిని కోర్టు జైలుకు పంపదని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బెయిల్‌ను ఎలా దుర్వినియోగం చేస్తున్నారో న్యాయస్థానం ఆలోచించాలన్నారు.

తన అరెస్ట్ అక్రమమని కేజ్రీవాల్ చెబుతున్నారని... ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించలేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రచారం కోసం మాత్రమే మధ్యంతర బెయిల్ ఇచ్చినట్లు తెలిపారు. తిరిగి ఆయన జైలుకు వెళ్లవలసిందే అన్నారు. అలాంటప్పుడు ఇది కేజ్రీవాల్‌కు అనుకూల తీర్పు ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. తీహార్ జైల్లో కెమెరాల ద్వారా తన కదలికలు ప్రధాని కార్యాలయానికి చేరుతున్నాయన్న కేజ్రీవాల్ వ్యాఖ్యలను అమిత్ షా ఖండించారు. జైలు పాలన అధికారం ఢిల్లీ ప్రభుత్వం పరిధిలో ఉంటుందన్నారు.

# భారత్ పేద దేశమే..!

### మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా పరిస్థితి మారదు - 140 కోట్ల జనాభా కారణంగానే మనది పెద్ద ఆర్థిక వ్యవస్థ- అంతే తప్పితే ఆనందించటానికి ఏమీ లేదు



న్యూఢిల్లీ : గత 20 ఏళ్ల పాలనను చూస్తే రెండు ప్రధాన జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలు చెరో పదేండ్లు పాలించాయి. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ రెండు పార్టీలూ దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రధానంగా దృష్టి సారిస్తామని చెప్తున్నాయి. ఇక మోడీ సర్కారు అయితే తమ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే ఐదో స్థానానికి చేరిందని చెప్పుకుంటున్నది. ప్రస్తుతం భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా ఉన్నది. మూడో సారి కేంద్రంలో అధికారంలోకి వస్తే భారత్‌ను ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా తీర్చి దిద్దుతానని మోడీ చెప్తున్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ మాత్రం మోడీ తన మాటలతో ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నది. కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి చిదంబరం మాత్రం అలా చేయడం గణాంకాల వరకే పరిమితంగానీ, ఆచరణ సాధ్యం కాని విషయమని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి(ఐఎంఎఫ్) ప్రకారం.. కొంతకాలంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ ఉన్నది. 2023 ఆర్థిక సంవత్సరంలో దాని వృద్ధి రేటు 7.2 శాతంగా ఉన్నది. ఇది జీ20 దేశాలలో రెండో అత్యధికం. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ ఆర్థిక వ్యవస్థల సగటు కంటే దాదాపు రెండింతలు. ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్ ప్రకారం.. వచ్చే నెలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నదనీ, ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ కాలంలో భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. “మోడీ ప్రభుత్వం మళ్లీ మూడోసారి ఏర్పాటవుతుంది. ప్రధాని ప్రకటన ప్రకారం వచ్చే ఏడాది లేదా మరి కొంత కాలంలో ఐదో స్థానం నుంచి భారత ఆర్థిక వ్యవస్థ మూడో స్థానానికి చేరుకుంటుంది” అని రాంచీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆమె చెప్పారు. వచ్చే మూడేళ్లలో (2027 నాటికి) భారత్.. జపాన్, జర్మనీలను అధిగమించి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు. అయితే, గత నవంబర్‌లో ఆమె చేసిన మునుపటి అంచనాతో ఈ లక్ష్యం విరుద్ధంగా ఉన్నదని నిపుణులు అంటున్నారు. గత నెలలో విడుదల చేసిన ఐఎంఎఫ్ ప్రపంచ ఆర్థిక నివేదిక ప్రకారం.. భారత్ ప్రస్తుతం 2023లో 3.6 ట్రిలియన్ డాలర్ల ఉత్పత్తితో ఐదో స్థానంలో ఉన్నది. జర్మనీ, జపాన్ వరుసగా 4.45 ట్రిలియన్ డాలర్, 4.21 ట్రిలియన్ డాలర్లతో మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. అయితే, 2024లో భారత జాతీయ ఉత్పత్తి 3.9 ట్రిలియన్ డాలర్లకు పెరగవచ్చు. అయితే, జపాన్ ర్యాంకింగ్ 4.1 ట్రిలియన్ డాలర్లకు తగ్గిపోయినప్పటికీ.. భారత్ ర్యాంకింగ్ స్థిరంగా ఉంటుంది. వాస్తవానికి, 2025లో భారత్..జపాన్‌ను అధిగమించి 4.4 ట్రిలియన్ డాలర్ల ఉత్పత్తితో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటుందనీ, జపాన్ ఆర్థిక వ్యవస్థ 4.3 ట్రిలియన్ డాలర్లతో ఐదో స్థానంలో స్థిరపడుతుంది. మూడో ఆర్థిక వ్యవస్థకు చేరాలంటే అంత సులువు కాదన్న విషయాన్ని చిదంబరంతో పాటు ఆర్థిక నిపుణులూ వినిపిస్తున్నారు. 2025 నాటికి ఉంటుందని సీతారామన్ చెప్తున్నప్పటికీ అదంత సులువేం కాదని అంటున్నారు. ఐఎంఎఫ్.. భారత్.. జర్మనీని అధిగమించి 2027 నాటికి మూడో స్థానానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నది. అయితే కొంతమంది ఆర్థికవేత్తలు దీనిని 2029 తర్వాత మాత్రమే సాధించగలమని అంచనా వేస్తున్నారు. అయితే, ఆర్థిక వ్యవస్థకు సంబంధించి గణాంకాలు ఎలా ఉన్నా.. దేశంలో మాత్రం పేద, మధ్య తరగతి ఆర్థిక స్థితిగతులు మాత్రం మారటం లేదని నిపుణులు అంటున్నారు. ఇప్పటికీ, దేశంలోని అనేక మంది ప్రజలకు తినటానికి సరైన తిండి దొరకటం లేదనీ, ఉండటానికి నివాసమూ లేదని చెప్తున్నారు. ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రకారం.. మనం ఎప్పుడు మూడో స్థానానికి చేరుకున్నా, ఆనందించటానికి మాత్రం ఎలాంటి కారణమూ లేదు. ఎందుకంటే, భారత్ పేద దేశంగా మిగిలిపోయే అవకాశం ఉన్నది. “నా అభిప్రాయం ప్రకారం.. భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారటం సాధ్యమే. కానీ ఇది వేడుక కాదు. ఎందుకంటే.. 140 కోట్ల జనాభా ఉన్నందున మనం పెద్ద ఆర్థిక వ్యవస్థ. ప్రజలు ఉత్పత్తికి కారకులు. కాబట్టి మనం పెద్ద ఆర్థిక వ్యవస్థ ఎందుకంటే మనకు ప్రజలు ఉన్నారు. కానీ మనది ఇప్పటికీ పేద దేశమే..” అని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.


## సంపాదకీయం

గురువారం, మే 16, 2024

# హిందువుల సంఖ్య తగ్గుతోందా

భారత జనాభాలో హిందువుల శాతం క్రమంగా తగ్గుతోందా.. అంటే అవుననే అంటున్నారు. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి(ఈఏసీపీఎం) తెలిపింది. భారత్‌లో హిందువుల జనాభా తగ్గుతూ ఉండగా, మరోవైపు బౌద్ధ, సిక్కు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల జనాభా పెరుగుతూ పోయింది. ఇక పార్సీలు, జైనులు జనాభా కూడా తగ్గింది. సమీప మిత్ర దేశాల్లో మెజారిటీ మతస్తుల సంఖ్య పెరుగుతుండగా, భారత్‌లో మాత్రం ఆ జనాభా తగ్గినట్లు రిపోర్టులో తెలిపారు. 1950లో మన దేశంలో హిందువులు దేశ జనాభాలో 84.68 శాతం ఉండగా, 2015 నాటికి ఇది 78.06 శాతానికి క్షీణించిందని వెల్లడించింది. అంటే హిందువుల వాటా జనాభాలో 7.82 శాతం తగ్గిందని పేర్కొంది. ఇదే సమయంలో భారత దేశ జనాభాలో ముస్లింల శాతం పెరిగింది. 1950 భారత జనాభాలో 9.84 శాతం ఉన్న ముస్లిం జనాభా.. 2015 నాటికి 14.09 శాతం పెరిగినట్లు పేర్కొంది. ముస్లిం జనాభాలో పెరుగుదల పరిశీలిస్తే 43.15 శాతంగా నమోదైనట్లు వివరించింది. ఇక 1950?2015 మధ్య క్రైస్తవులు, సిక్కుల వాటా స్వల్పంగా పెరిగిందని తెలిపింది. జైనులు, పార్శీల శాతం తగ్గిందని వెల్లడిచింది. సమాజంలో భిన్నత్వాన్ని పెంపొందించేందుకు వీలుగా ఉన్న అనుకూల వాతావరణాన్ని ఈ మార్పులు సూచిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇక జనాభా హెచ్చుతగ్గుల్లో మార్పులకు కొన్ని కారణాలను సలహా మండలి స్పష్టం చేసింది. విధానపరమైన చర్యలు, రాజకీయ నిర్ణయాలు, సామాజిక ప్రక్రియలు సమాజంలో జనాభా హెచ్చు తగ్గులకు కారణమవుతాయని తెలిపింది. శామికా రవి నేతృత్వంలోని ఈఏసీ?పీఎం ప్రపంచ వ్యాప్తంగా 167 దేశాల్లో పరిస్థితులను అధ్యయనం చేసి ఈమేరకు నివేదికను రూపొందించింది. ఆయా వర్గాల జనాభా నిర్దిష్టంగా ఎంద ఉందన్నది మాత్రం నివేదికలో పేర్కొనలేదు. తాజా నివేదిక ప్రకారం దక్షిణాసియాలోని బంగ్లాదేశ్, పాకిస్థాన్, శ్రీలంక, భూటాన్, ఆఫ్గానిస్థాన్ వంటి భారత పొరుగు దేశాల్లో మాత్రం ఆయా దేశాల్లోని మెజారిటీ మతస్థుల జనాభా శాతం పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. మైనార్టీల వాటా గణనీయంగా తగ్గినట్లు పేర్కొంది. 1950?2015 మధ్య మాల్దీవులు మినహా అన్ని ముస్లిం మెజార్టీ దేశాల్లోనూ మెజార్టీ వర్గం ప్రజల వాటా పెరిగింది. మాల్దీవుల్లో మెజార్టీ వర్గంగా ఉన్న షఫీ సున్నీల వాట 1.47 శాతం తగ్గింది. బంగ్లాదేశ్‌లో మెజార్టీ మతస్తుల వాటా 18 శాతం పెరిగింది. భారత ఉపఖండంలో ఇదే అత్యధిక పెరుగుదల. మన దాయాది దేశం పాకిస్థాన్‌లో మెజార్టీ వర్గమైన హనాఫీ ముస్లింల వాటా 3.75 శాతం పెరిగినట్లు నివేదిక పేర్కొంది. మొత్తంగా ఆదేశ జనాభాలో ముస్లింల వాటా పరంగా పెరుగుదల 10 శాతం నమోదైంది. ముస్లిమేతరులు మెజారిటీ వర్గాలుగా ఉన్న దేశాల్లో మయన్మార్, భారత్, నేపాల్‌లో మాత్రం మెజారిటీ మతస్థుల వాటా తగ్గిందని పేర్కొంది. ఇక అధిక ఆదాయం ఉన్న 35 దశాల్లో మెజార్టీ మతస్థుల వాటా సగటున 29 శాతం క్షీణించింది. ప్రపంచ సగటు(22శాతం)తో పోలిస్తే ఇది ఎక్కువ. 950 సంవత్సరంలో భారత్‌లో హిందువుల జనాభా 84.68 శాతం ఉండగా, 2015 నాటికి ఆ సంఖ్య 78.06 శాతానికి చేరుకున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. మరో వైపు గడిచిన 65 ఏళ్ల కాలంలో ముస్లిం జనాభా మాత్రం 9.84 శాతం నుంచి 14.09 శాతానికి పెరిగిందని స్టడీలో పేర్కొన్నారు. మయన్మార్‌లో హిందువుల జనాభా పది శాతం పడిపోయింది. నేపాల్‌లో కూడా హిందువుల సంఖ్య 3.6 శాతం తగ్గినట్లు తెలిపారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ కేంద్రంపై మరోసారి విరుచుకుపడ్డారు. ప్రధానమంత్రి ఆర్థికవ్యవహారాల సలహా మండలి(ఈఏసీ?పీఎం) నివేదికలోని గణాంకాలపై తేజస్వీ యాదవ్ సందేహం వ్యక్తంచేశారు. తాజాగా జనగణన చేపట్టకుండానే దేశంలో హిందూ, ముస్లింల జనాభాపై కేంద్రం ఎలా ఒక అంచనాకు వస్తుందని ప్రశ్నించారు. దేశంలో ముస్లింల జనాభా పెరిగిందని, హిందువుల జనాభా తగ్గిందంటూ విడుదలచేసిన ఈఏసీ?పీఎం రిపోర్ట్‌పై ఆయన స్పందించారు. “ అసలైన సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే హిందూ, ముస్లింల మధ్య మోడీ సర్కార్ చిచ్చుపెడుతోంది. జనాభా లెక్కలు లేకుండానే ఎలా ఈ కొత్త లెక్కలతో వచ్చారు.? 2021లో కూడా జనగణన ఎందుకు సాధ్యంకాలేదు. అప్పుడు, ఇప్పుడు మీరే అధికారంలో ఉన్నారు కదా. హిందూ, ముస్లింలను వేర్వేరుగా పక్షపాత ధోరణితో చూసే విధానాన్ని మానుకోండి. సమస్యల గురించే మాట్లాడండి’ అని తేజస్వీ హితవు పలికారు. హిందువుల సంఖ్య తగ్గుతోందా భారత జనాభాలో హిందువుల శాతం క్రమంగా తగ్గుతోందా.. అంటే అవుననే అంటున్నారు. ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి(ఈఏసీ?పీఎం) తెలిపింది. భారత్‌లో హిందువుల జనాభా తగ్గుతూ ఉండగా, మరోవైపు బౌద్ధ, సిక్కు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల జనాభా పెరుగుతూ పోయింది. ఇక పార్సీలు, జైనులు జనాభా కూడా తగ్గింది. సమీప మిత్ర దేశాల్లో మెజారిటీ మతస్తుల సంఖ్య పెరుగుతుండగా, భారత్‌లో మాత్రం ఆ జనాభా తగ్గినట్లు రిపోర్టులో తెలిపారు.


# ఇజ్రాయెల్ డొల్లతనాన్ని బైటపెట్టే యూదు ప్రతిఘటన



గత కొన్ని వారాలుగా పాలస్తీనాపై ఇజ్రాయెల్ జరుపుతున్న నరమేధం ఆపాలని భిన్న జాతుల, మతాల, దేశాల విద్యార్థులు, భారతీయ సంతతి విద్యార్థులతో సహా, అమెరికన్ విశ్వవిద్యాలయాలలో తీవ్ర నిరసనలు జరుపుతున్నారు. దాదాపు 120కి పైగా విశ్వవిద్యాలయాల్లో టెంట్లు వేసుకుని తమ విశ్వవిద్యాలయాల పాలక మండళ్లు ఇజ్రాయెల్‌కి చెందిన లేక సంబంధమున్న కంపెనీలలో పెట్టిన పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని, ఆయా లాభాలని వాడుకోవటం అది జరుపుతున్న నరమేధంలో పాలు పంచుకున్నట్లేనని వారు వాదిస్తున్నారు. ఇవే నిరసనలు ఇంగ్లాండు, ఫ్రాన్స్‌లలో కూడా ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకూ అమెరికా, ఐరోపా, ఆసియా దేశాల వీధుల్లో కొన్ని నెలలుగా జరుగుతున్న నిరసనలకు ఇవి కొనసాగింపు. ఈ నిరసనల్లో ప్రధాన అంశం %-% ఇజ్రాయెల్‌కు, జయోనిజానికి (అంటే యూదు మత రాజ్య భావనకు) వ్యతిరేకంగా పెద్ద ఎత్తున యూదులు పోషిస్తున్న కీలక పాత్ర. అక్టోబర్ 7న హమాస్ దాడుల తర్వాత, ప్రపంచ వ్యాప్తంగా జయోనిస్టులు, అమెరికన్ మితవాదులు, మన దేశంలో హిందూత్వ వాదులు ఇస్లామోఫోబియా (ముస్లిం ద్వేషం) అనే మౌలిక భూమికపైన ఏకమై పాలస్తీనా ప్రజల స్వతంత్ర ఆకాంక్షకు, వారి ప్రతిఘటనకు వ్యతిరేకంగా ఉధృతమైన ప్రచారం ప్రారంభించారు. దీని సారాంశం వందేళ్ళ పాలస్తీనా స్వతంత్ర పోరాటాన్ని హమాస్‌కు, హమాస్‌ని అక్టోబర్ 7 ఘటనకు, ఆ ఘటనని ఒక టెర్రరిస్టు చర్యకు కుదించటంబీ అలాగే 75ఏళ్ల ఇజ్రాయెల్ చేస్తూ వచ్చిన దురాక్రమణని, దౌర్జన్యాన్ని, క్రూర హింసని ‘హిట్లర్ నరమేధానికి గురయిన యూదుల ఆత్మరక్షణ చర్యలు’గా అర్థం చేసుకోవాలని అందరికీ చెప్పటం. ఈ ప్రచారంలో పాలస్తీనా అరబ్బుల ప్రతిఘటన ఇస్లామిక్ టెర్రరిజంగానూ, అన్ని అంతర్జాతీయ మానవతా చట్టాలనూ ఉల్లంఘిస్తూ వచ్చిన ఇజ్రాయెల్ ‘బాధిత’ సమాజంగానూ కనిపిస్తారు. అక్టోబర్ 7 తర్వాత ఇజ్రాయెల్ గాజాపై కనీ వినీ ఎరుగని రీతిలో జరిపిన నరమేధాన్ని సరయిన ‘ప్రతి చర్య’గా సమర్థించటమే ఈ ఊదరగొట్టే ప్రచార ఉద్దేశం. ఇలా చెయ్యటం ఇజ్రాయెల్ పాలకులకు, దాని అమెరికన్, యూరోపియన్ సమర్థకులకు కొత్త కాదు. 1950ల నుండే వాళ్ళా ప్రచార ఆయుధాల్ని సమకూర్చుకుని, ఎప్పటికప్పుడు పదును పెట్టుకుంటూ వాడుకుంటున్నారు. దానికి కావాల్సినంత డబ్బు తమ సంస్థలు, లాబీలు, ట్రస్టుల ద్వారా వాళ్ళు ఖర్చుపెట్టి తమక్కావాల్సింది చేయించుకుంటారని ‘ది ఇజ్రాయెలీ లాబీ’ అనే పుస్తకం రాసిన అమెరికన్ యూదు విదేశాంగ విధాన నిపుణులు 2006లోనే బయటపెట్టారు. ఇజ్రాయెల్ తన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా పిల్లలకి స్కూళ్లు స్థాపించి వాటిల్లోనూ, ప్రపంచ వ్యాప్తంగా యూదు యువతకి తన సైన్యంలోకి ఆహ్వానించి ట్రైనింగ్‌లో భాగంగా ఈ ప్రాపంచిక దృక్పథాన్ని బాగా నూరిపోస్తూ ఉంటుంది. ప్రపంచంలో యూదులు తప్ప ఇంకెవరూ నరమేధానికి గురి కాలేదని, కాబట్టి పురాణాల్లో వున్న విధంగా పాలస్తీనాపై యూదులకి తప్ప అరబ్బులకి ఏ మాత్రం హక్కులుండకూడదని, వారు వెళ్లిపోకుండా అక్కడుండటం తన అస్తిత్వానికే ముప్పని, ప్రపంచం ఎట్లా గొట్లా వారిని ఇజ్రాయెల్ నుండి వెళ్లిపోయేలా తనకి సహకరించాలని నెతన్యాహూతో సహా అనేక మంది యూదు రాజ్య భావనని మోసే యూదులు నమ్ముతారు. అసలు నరమేధం అనే మాట ఇంకెవరికీ వాడకూడదని కూడా ఈ జయోనిస్టు యూదులు వాదిస్తుంటారు. ఆఫ్రికాలో, అమెరికాలో ఐరోపా వలస రాజ్యాలు నల్ల జాతీయులు, స్థానికులు, భారతీయులపై జరిపిన అనేక మారణకాండలు, ఇంకా ఆటోమోన్ సామ్రాజ్యం రొమేనియన్లపై జరిపిన నరమేధం, రువాండాలో హుతీలు, టూట్సీలపై, అలాగే కోసోవోలో ముస్లింలపై జరిపిన మారణకాండల కంటే తమదే తీవ్రమైందని తెల్లజాతికి చెందిన ఈ జయోనిస్టు యూదులు బలంగా నమ్ముతారు. అది పునరావృతం కాకుండా ఉండాలంటే ఎంతకయినా తెగించాలి అని బలంగా నమ్మే వీళ్ళు 1948లో పాలస్తీనా నుండి స్థానిక 8 లక్షల అరబ్బులని వెళ్లగొట్టి ఆ తర్వాత వారి వ్యవసాయ భూములని స్వాధీనం చేసుకుని, వారి ప్రాంతాలని ఆక్రమించి పైగా వారి పట్ల దయ చూపకుండా జాతి వివక్ష, జాత్యహంకారంతో రెండవ శ్రేణి పౌరులుగా చూస్తూ, దాన్ని ‘ఆత్మరక్షణ’ పేరుతో, ‘అరబ్బుల/ముస్లింల అనాగరికత, హింసాత్మకత’ పేరుతో గత 75 ఏళ్లుగా సమర్థించుకుంటూ వచ్చారు. పాలస్తీనా ప్రజలు తమపై రుద్దబడిన ఈ వలస, జాత్యహంకార పాలనకి వ్యతిరేకంగా జరుపుతూ వచ్చిన పోరాటానికి వలస పాలన నుండి బయట పడిన అనేక మూడవ ప్రపంచ దేశాలు, భారతదేశంతో సహా, ఈ మధ్య వరకూ సహానుభూతి ప్రకటిస్తూనే వచ్చాయి. అమెరికాలో కూడా ఇజ్రాయెల్ సైన్యంలో పనిచేసింతర్వాత జయోనిస్టు దృక్పథం మార్చుకున్న వాళు ్ళ ఒక రకమైతే, ఆఫ్రికన్ అమెరికన్ నిరసనల్లో ‘బ్లాక్ లైవ్స్ మ్యాటర్’లో పాల్గొన్న క్రమంలో పాలస్తీనా గురించి అర్థం చేసుకున్న యువత రెండవ రకం. వీళ్ళందరూ ‘ఇఫ్ నాట్ నౌ’ అనే సంస్థ స్థాపించి గత దశాబ్దం కాలంగా జయోనిజానికి వ్యతిరేకంగా నిరసన చేస్తున్నారు. వీళ్ళు కాకుండా యూదు మత స్ఫూర్తితో పనిచేసే సనాతన యూదులతో సహా, నరమేధం తమకే కాదు ఎవరిపైనా జరక్కూడదు అనే రాజకీయ స్పృహ వున్న యూదులతో కూడుకున్న ‘జూస్ ఫర్ పీస్’ అనే సంస్థ చాలా చోట్ల వ్యాపించి, అధికారంలో వుండే జయోనిస్టు యూదుల ప్రభావాన్ని తగ్గించటానికి శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఐరోపాలో కూడా నవమోడ్ (ఇంగ్లాండ్) జ్యూయిష్ వాయిస్ (జెర్మనీ), ఇటువంటి సంస్థలు వచ్చాయి. అక్టోబర్ నుండి ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధం వీరిని మరింత బలోపేతం చేసి రోడ్ల మీదకి తెచ్చాయి. యూదు మతం గాని, యూదుల చరిత్ర గాని ఇతరులని అణిచివేసి, వారిని చంపేవి కాదని, ఇజ్రాయెల్ రాజ్యం చేస్తోంది ఈ రెండింటి స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకమని వీళ్ళు నొక్కి చెప్తున్నారు. న్యాయం, శాంతి, ప్రజాస్వామ్యం, జాతి వివక్ష నిర్మూలన, వలస వాద ప్రభావం, సామ్రాజ్యవాదం గురించి తరగతి గదుల్లో నేర్చుకునే యూనివర్సిటీ విద్యార్థులు వాటి కోసం పోరాటానికి దిగటం పెద్ద వింతేమీ కాదు. ఇవి బోధించే అధ్యాపకులు కూడా వీరికి మద్దతు నివ్వటం సహజమే. క్యాంపస్‌లలో యూదు విద్యార్థులు పాలస్తీనా, అరబ్బు విద్యార్థులతోనే కాక, ఆఫ్రికన్ అమెరికన్ విద్యార్థులతో కూడా కలిసి పని చేస్తున్నారు. ఆఫ్రికన్ అమెరికన్ ఉద్యమకారులు పాలస్తీనా విముక్తి కోసం జరుగుతున్న ఉద్యమంతో సంఘీభావం తెలపటం 1960ల్లోనే ప్రారంభమయినప్పటికీ, జార్జ్ ఫ్లాయిడ్ హత్య సమయంలో పాలస్తీనా ఉద్యమకారులు పోలీసులతో ఎట్లా నెగ్గుకు రావాలో సోషల్ మీడియాలో సలహాలివ్వటం తర్వాత పెరిగిందని ప్రముఖ నల్లజాతి రచయిత తా నెహుసి కోయెటీస్ చెప్తారు. ఆయన, మరికొంత మంది నల్లజాతి మేధావులు, ఉద్యమకారులు వెస్ట్ బ్యాంకుకి వెళ్లటంతో అక్కడ ఇజ్రాయెల్ పాటిస్తున్న జాతి వివక్ష, సెగ్రిగేషన్ ఈ తరం వాళ్లందరికీ అర్థమై ఈ సంఘీభావానికి దారి ఏర్పడిందని అయన అంటారు. విద్యార్థుల నిరసన శిబిరానికి వచ్చిన ఏంజెలా డేవిస్ -‘1960ల నుండి నేను ఇటువంటి నిరసనల కోసం ఎదురుచూస్తున్నాను. మీరు చేస్తున్న నిరసనలు చరిత్రాత్మకమైనవి’ అని చెప్పటం ఈ సంఘీభావ లోతుని తెలుపుతుంది. పాలస్తీనా కోసం జరుగుతున్న నిరసనల్లో యూదులు ముందున్నారనే పరిజ్ఞానం జయోనిస్టుల కథనాన్ని నిర్వీర్యం చేస్తుంది. పాలస్తీనా కోసం నిరసనలు ‘యూదు వ్యతిరేకమైనవే’ అన్న నిందకి విశ్వసనీయత లేకుండా చేస్తుంది. పాలస్తీనాలో జరుగుతోంది ముస్లిములకూ యూదులకూ జరిగే మతపరమైన యుద్ధం కాదని, యూదులూ అరబ్బుల మధ్య ఏ జన్మ వైరుధ్యం లేదని, కేవలం పాలస్తీనా వనరులపై మనుషులపై ఆధిపత్యం కోసం ఇజ్రాయెల్‌ని జాత్యహంకార రాజ్యంగా జయోనిస్టులు తయారు చేశారని బయటికి తెస్తుంది. జరుగుతున్న నరమేధానికి ఇజ్రాయెల్ కూడగట్టాలని చూస్తున్న నైతిక, ఆర్థిక బలాన్ని దెబ్బతీస్తుంది. అందువల్లే కాబోలు పద్ధతి ప్రకారం, నిర్దిష్టమైన డిమాండ్లతో, శాంతియుతంగా, యూనివర్సిటీ కేటాయించిన చోటులో జరుగుతున్న విద్యార్థి నిరసనలని అణచటానికి వారి పైకి యుద్ధానికెళ్ళే సైనికుల మాదిరి గన్నులు, బుల్‌డోజర్లతో పోలీసులని పంపించి దౌర్జన్యానికి పాల్పడుతున్నాయి ప్రభుత్వాలు. ఈ చర్యలు ఆయా దేశాల్లో రాజకీయాలకి, పెట్టుబడిదారులకి, ఇజ్రాయెల్‌తో వున్న గాఢమైన సంబంధాన్నే గాక, జరుగుతున్న నిరసనలు యథాస్థితి వాదాన్ని ఎంత భయపెడుతున్నాయో కూడా సూచిస్తున్నాయి.

# కుటుంబ వ్యవస్థను పటిష్టం చేద్దాం

ఒక కుటుంబంలో తాత, అమ్మ మొదలు వారి పిల్లలు, వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి కుటుంబంలో ఉండేవి. ఇంటిలోని పెద్దకు అందరూ గౌరవం ఇస్తూ, ఆయన మాటే వినేవారు. ఆ కుటుంబాలలో పెద్దల సంరక్షణలో పిల్లలు ఆనందంగా ఉండేవారు. కష్టసుఖాలు సమానంగా పంచుకునే ఆత్మీయులు, ఆపదలో ఆదుకునే బంధుమిత్రులతో ఒంటరితనం అనే భావన లేకుండా ఆనందంగా గడిపిన కుటుంబాలెన్నో ఉన్నాయి. కానీ నేడు చూస్తే ఉమ్మడి కుటుంబాలుగా ఉన్న ఎన్నో కుటుంబాలు ఆధునిక ప్రపంచంలో చిన్న కుటుంబాలుగా మారాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కలసి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ను దెబ్బ తీసింది. అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం ప్రతి సంవత్సరం మే 15న విశ్వవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందుతున్నప్పటికీ సమాజంలో కుటుంబ వ్యవస్థ బలహీనపడుతున్న విషయాన్ని గుర్తించి, కుటుంబ విలువలను తెలియజేయడం కోసం, ఉమ్మడి కుటుంబాల అవసరం గురించి వివరించడం కోసం ఈ రోజును ప్రత్యేకంగా కేటాయించారు. పూర్వకాలంలో మాదిరిగా ప్రస్తుతం ఉమ్మడి కుటుంబాలు ఉండడం లేదు. ఒంటరితనం పెరిగిపోయి వ్యసనాలకు బానిసలు కావడం, పట్టించుకునేవారు లేకపోవడంతో విచ్చల విడిగా బతకడం, పిల్లలకు సంస్కృతి సాంప్రదాయం తెలియజేసే తాతలు, అమ్మలు లేకపోవడం, క్షణికావేశంలో నేరస్థులుకావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. కుటుంబ వ్యవస్థ బలహీనమవ్వడం మూలంగా సమాజంలో జరిగే నష్టాలను, తీవ్ర పరిణామాలను గ్రహించిన ఐక్యరాజ్య సమితి కుటుంబ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం 1993, మే 15న అంతర్జాతీయ కుంటుంబ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించింది. కుటుంబ వ్యవస్థను కాపాడుకోవడం అనే అంశాన్ని వివరిస్తూ ప్రజా చైతన్యంకోసం ప్రపంచ వ్యాప్తంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించి కుటుంబ వ్యవస్థ ప్రాధాన్యతను వివరించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంది. విచ్ఛిన్నమవుతున్న కుటుంబాల మధ్య తిరిగి ప్రేమానురాగాలు పెంపొందించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ కుటుంబ దినోత్సవాన్ని జరుపుకోవడానికి నిర్ణయించింది. కుటుంబ సమైక్యత గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, కుటుంబ పెద్దల నైపుణ్యాన్నీ, అనుభవాలను పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో ఈ రోజును జరుపుకుంటున్నాము. కుటుంబ వ్యవస్థ మన సమాజం మనకు ఇచ్చిన ఒక గొప్ప అరుదైన కానుకగా భావించవచ్చు. కుటుంబం అనేది సమాజంలో ఒక ముఖ్యమైన భాగం. ఈ ప్రత్యేకత



కారణంగా కుటుంబం వ్యక్తిని జాతికి అనుసంధానం చేస్తూ వసుధైక కుటంబం అనే దిశలో ప్రయాణానికి తోడ్పడుతున్నది. సామాజిక, ఆర్థిక భద్రతకు ఒక సంపూర్ణ వ్యవస్థ కావడంతో పాటు, కొత్త తరానికి సంస్కారాలు, విలువలు నేర్చే ముఖ్యమైన మాధ్యమంగా కూడా కుటుంబం వ్యవహరిస్తుంది. కుటుంబ వ్యవస్థ వల్ల సమాజానికి మనం ఇచ్చే సందేశం ఎంతో గొప్పది. ప్రపంచ దేశాల్లో భారత దేశ కుటుంబ వ్యవస్థలా మరెక్కడా లేకపోవడం అనేది మన ధర్మం గొప్పతనంగా భావించవచ్చు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు, నాగరికత అభివృద్ధికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. పూర్వకాలం నుండి మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని చరిత్ర ద్వారా మనకు తెలిసిందే. మన దేశంలో ఉమ్మడి కుటుంబాల వారు ఆనందంగా ఉన్నారని మన చరిత్ర ద్వారా మనం తెలుసుకున్న నిజం. ఒక కుటుంబంలో తాత, అమ్మ మొదలు వారి పిల్లలు, వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి కుటుంబంలో ఉండేవి. ఇంటిలోని పెద్దకు అందరూ గౌరవం ఇస్తూ, ఆయన మాటే వినేవారు. ఆ కుటుంబాలలో పెద్దల సంరక్షణలో పిల్లలు ఆనందంగా ఉండేవారు. కష్టసుఖాలు సమానంగా పంచుకునే ఆత్మీయులు, ఆపదలో ఆదుకునే బంధుమిత్రులతో ఒంటరితనం అనే భావన లేకుండా ఆనందంగా గడిపిన కుటుంబాలెన్నో ఉన్నాయి. కానీ నేడు చూస్తే ఉమ్మడి కుటుంబాలుగా ఉన్న ఎన్నో కుటుంబాలు ఆధునిక ప్రపంచంలో చిన్న కుటుంబాలుగా మారాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి కలసి ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ను దెబ్బ తీసింది. నేటి ఆధునిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించలేని పరిస్థితి నెలకొంది. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలకరించుకునే సమయం లేదంటే మన కుటుంబ వ్యవస్థ ఎంత బలహీన పడిందో అర్థం చేసుకోవచ్చు. అందరూ డబ్బు సంపాదించే యంత్రాలుగా మారి, తల్లి దండ్రులను చూసుకొనే తీరికలేక వృద్ధాశ్రమాలలో వేస్తున్నారు. ఉమ్మడి కుటుంబాలలో కలిసిమెలిసి ఉండే మనసులు కానీ, మనుషులు కాని లేక, పెళ్లయిన వెంటనే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఉండి కూడా మొబైల్ ఫోన్ చేతిలో పట్టుకొని ఒంటరై పోతున్నారు. సలహాలు సూచనలు ఇచ్చే పెద్దవారు లేక, ఆపదలో ఆదుకునే ఆత్మీయులు రాక, కనీసం మనసులోని బాధలను పంచుకునే బంధువులు ఉండక, జీవితమంటే విసుగు వచ్చే స్థాయికి నేటి యువత వెళ్లిందంటే కారణాలను గుర్తించాల్సిన అవసరం ఉంది. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం కాకుండా కాపాడుకుంటూ, ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యతను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కుటుంబ వ్యవస్థ ముఖ్యోద్దేశాలు పిల్లలకు సమాజంలో ఒక స్థానాన్ని కల్పించడం, సంస్కృతిని వారికి అందజేయడం, ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంగా ఉండాలి. ఆడవారు, మగవారు వేరు వేరు పనులు పంచుకొని జీవనాన్ని సాగిస్తూ శ్రమవిభజనకు ఒక ఉదాహరణగా ఉంటుంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం దొరకని కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. కేవలం ఫోన్‌లోనో, మొబైల్‌లోనో యోగక్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా ఉన్నాయంటే విచారకరం. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మన దేశం పుట్టిల్లు. ఇప్పుడు అలాంటి ఉమ్మడి కుటుంబాలున్న వారిని వెతికినా దొరకడం లేదు.

# అక్కడే..ఫోకస్!

## ఆ నాలుగింటిపైనే జనం ఆసక్తి




**హైదరాబాద్:** అవును దేశ వ్యాప్తంగా 543 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే నాలుగు విడతల్లో 379 స్థానాలకు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. మరో 3 విడతల్లో మిగిలిన స్థానాలకు ఎన్నికలు జరగున్నాయి. కాగా, ఈ నెల 13న దేశ వ్యాప్తంగా జరిగిన నాలుగో విడతలో 96 లోక్?సభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో హైదరాబాద్ లోక్‌సభ స్థానం అందరి దృష్టిని ఆకర్షించింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఈ స్థానం అందరిని తనవైపు చూపు తిప్పుకునేలా చేసింది.

**రాహుల్ పోటీ చేసే రెండూ కీలకమే..**

కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ పోటీ చేసిన వాయనాడ్, రాయబరేలితో పాటు బీజేపీ అభ్యర్థి పోటీ చేసిన తమిళనాడులోని కోయంబత్తూర్ స్థానాలపై కూడా అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. ఇప్పటికే కోయంబత్తూర్?లో మొదటి విడత ఎన్నికలు జరిగాయి. ఇక్కడి నుంచి బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై పోటీ చేశారు. ఆయన గెలుపుపై బెట్టింగ్స్ పెద్ద ఎత్తున నడుస్తున్నాయి. అటు వాయినాడ్ నుంచి రెండో విడతలో భాగంగా కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ పోటీ చేశారు. ఇక్కడ ఆయనకు ప్రత్యర్థులుగా సీపీఐ నుంచి అన్నీ రాజాతో పాటు బీజేపీ ఆ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రన్ గట్టి పోటీ ఇచ్చారు. ఈ స్థానంపై కూడా దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.
మరోవైపు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న మరో స్థానం ఉత్తర ప్రదేశ్‌లోని రాయబరేలి. గత ఎన్నికల వరకు పోటీ చేసిన అమేథీ నుంచి కాకుండా.. తన తల్లి, నాయనమ్మ, తాత ప్రాతినిధ్యం వహించిన రాయబరేలిని రాహుల్? ఎంచుకోవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు రాహుల్ రాయబరేలితో పాటు వాయనాడ్ నుంచి గెలిస్తే ఏ లోక్ సభ నియోజకవర్గాన్ని ఉంచుకుంటానేది హాట్ టాపిక్‌గా మారింది.

**అలా అయితే.. ప్రియాంక బరిలో దిగేనా**

ఒకవేళ రాహుల్ గాంధీ రెండు చోట్ల గెలిస్తే.. రాయబరేలికి రాజీనామా చేసి తన చెల్లెలు ప్రియాంక వాద్రాను బరిలో దింపాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. మరోవైపు 2014 వరకు తనకు కంచుకోటగా ఉన్న అమేథీ బరిలో తన కుటుంబానికి సన్నిహితుడైన శర్మను బరిలో దించారు. అక్కడ బీజేపీ తరుపున స్మృతి ఇరానీ రెండోసారి ఈ స్థానం గెలవాలనే పట్టుదలతో పనిచేస్తున్నారు. ఇక ఇక్కడ ఫలితం ఎలా ఉండబోతుందో వేచి చూడాల్సిందే.

**టఫ్ ఫైట్ ఇచ్చిన మాధవీలత..**

ఈ మూడు లోక్‌సభ సీట్లతో పాటు హైదరాబాద్ లోక్‌సభ స్థానంపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొనేలా చేశారు బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత. తన ప్రచారంతో ఒవైసీకి ముచ్చెమటలు పట్టించారు. ఎన్నడూ గుడిముఖం చూడని ఒవైసీని గుళ్ల వైపు పరిగెత్తాలా చేశారనే ప్రచారం ఉంది. అయితే.. బీజేపీ అధిష్ఠానం మాధవీలతను దించడం వెనక పెద్ద గ్రౌండ్ వర్క్ చేసినట్టు తెలుస్తోంది. ఆమె అప్పటికే తన లోక్ సభ నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలతో ప్రజల్లో వెళ్లారు. అయితే.. ఎన్నికల ఫలితాల తర్వాత మొత్తంగా ఒవైసీకి కోటకు బీటలు వారేలా చేస్తారా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. అంతేకాకుండా ఈ నియోజకవర్గంలో ఎవరు గెలిచినా.. టఫ్ ఫైట్‌లో తక్కువ మార్జిన్‌తో బయటపడతారనేది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**పెద్ద మొత్తంలో నకిలీ ఓట్ల తొలగింపు..**

ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో దాదాపు 5 లక్షల బోగస్ ఓట్లు తొలిగించారు. ఇలా తొలిగించిన ఓట్లలో అత్యధిక శాతం మజ్లిస్ ప్రభావిత ప్రాంతాల్లో ఉండటంతో రాబోయే ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యే అవకాశం లేకపోలేదని ఆ పార్టీ నేతల్లో కలకలం నెలకొంది.. హైదరాబాద్ పరిధిలో దాదాపు ఇంత పెద్ద మొత్తంలో నకిలీ ఓట్లను తొలిగించడం అనేది ఓ రికార్డు అనే చెప్పాలి. తన లోక్‌సభ పరిధిలో ఇన్ని లక్షల బోగస్ ఓట్లను తొలిగించినా ఒవైసీ కిక్కురుమనకుండా ఉండటం వెనక ఆయన ఓటమి భయాన్ని సూచిస్తోందనే వాదన కూడా ఉంది.

**పాతబస్తీలో ఫుల్ రెస్పాన్స్..**

మరోవైపు మాధవీలత ప్రచారానికి ఊహించిన రేంజ్‌లో పాతబస్తీ లాల్ దర్వాజా, సుధా టాకీస్ ప్రాంతాల్లో రెస్పాన్స్ రావడం ఆమెకు మాంచి బూస్ట్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఓల్డ్ సిటీలో లాల్ దర్వాజా,సుధా టాకీస్, రాజన్న బావి, హరిబౌలి, గౌలిపురా, ఛత్రినాక, దూద్ బౌలి, మలక్ పేట, మాదన్న పేట, ఉప్పుగూడ జియా గూడ, మంగళ్ హాట్ వంటి ప్రాంతాల్లో హిందూ ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఈ సారి ఈ ఓట్లన్నీ గంపగుత్తగా మాధవీలతకు పడే అవకాశాలు ఉన్నాయనే వాదన కూడా వినిపిస్తోంది.

**అసాధ్యమేమీ కాకపోవచ్చు..**

ముఖ్యంగా పాతబస్తీలో ఎక్కువ మంది చిరు ఉద్యోగులు మాధవీ లత ప్రసంగాలు వినడానికి సెలవులు పెట్టి మరి వచ్చినట్టు తెలుస్తోంది. మొత్తంగా ఒవైసీని భయపెట్టే సివంగి వచ్చిందని అందరూ చెప్పుకున్నారు. ఇక.. హైదరాబాద్ లోక్‌సభ పరిధిలో ఉత్తర ప్రదేశ్ తరహా పోల్ మేనేజ్‌మెంట్ జరిగేలా చర్యలు తీసుకున్నట్టు సమాచారం. ఏది ఏమైనా నకిలీ ఓట్లు తొలిగింపుతో పాటు 2 శాతం అటు వైపు ఓట్లు పడినా.. మాధవీ లతా హైదరాబాద్ స్థానంలో సంచలనం సృష్టించడం ఖాయం అని అనలిస్టులు అంచనా వేస్తున్నారు.

# న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడి అరెస్టు చట్ట విరుద్ధం




న్యూఢిల్లీ: యుఎన్‌పిఎ(నిరోధక) చట్టం కింద న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్తను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేయడం చట్టవిరుద్ధమని, ఆయనను వెంటనే జైలు నుంచివిడుదల చేయాలని సుప్రీంకోర్టు బుధవారం ఆదేశించింది. 2023 అక్టోబర్ 4న రిమాండు విధిస్తూ జారీచేసిన రిమాండ్ దరఖాస్తు కాపీని పుర్కాయస్తకు కాని ఆయన న్యాయవాది కాని అందచేయలేదని జస్టిస బిఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాతో కూడి ధర్మాసనం తెలిపింది. పుర్కాయస్తను అరెస్టు చేయడం, తదనంతరం రిమాండు చేస్తూ జారీచేసిన ఉత్తర్వులు చెల్లవని ధర్మాసనం స్పష్టం చేసింది. దిగువ కోర్టు సూచించిన మేరకు బెయిల్ బాండ్లను సమర్పించిన అనంతరం పుర్కాయస్తను విడుదల చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అన్‌లాఫుల్ యాక్టివిటీస్(ప్రివెన్షన్) చట్టం, 1967 కింద 2023 అక్టోబర్ 3 నుంచి పుర్కాయస్త జుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఢిల్లీ పోలీసులకు చెందిన ప్రత్యేక సెల్ ఆయనను అరెస్టు చేసింది. పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ప్రకారం పుర్కాయస్తకు చెందిన న్యూస్‌క్లిక్ పోర్టల్‌కు చైనా నుంచి భారీ స్థాయిలో నిధులు అందాయి. ఇది భారతదేశ సార్వభౌమాధికారానికి అంతరాయం కలిగిస్తుందని, దేశం పట్ల అవిధేయతను దారితీస్తుందని పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ ప్రక్రియను దెబ్బతీసేందుకు పీపుల్స్ అలయెన్స్ ఫర్ డెమోక్రసి అండ్ సెక్యులరిజం(పిఎడిఎస్) అనే గ్రూపుతో పుర్కాయస్త కుట్ర పన్నారని ఎఫ్‌ఐఆర్‌లో ఆరోపించారు. కాగా..పంకజ్ బన్సల్ కేసులో మనీ లాండరింగ్ చట్టం కింద తమకు సంక్రమించిన అధికారాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) దుర్వినియోగం చేసినట్లు అభిశంసిస్తూ సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ధర్మాసనం ప్రాతిపదికగా తీసుకుంది.

# మల్టీస్టారర్ కూటమి ప్రభుత్వం ఖాయం: బుద్ధా వెంకన్న



**ఎన్టీఆర్ బ్యూరో:** మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో మల్టీస్టార్ మహా కూటమి ఏపీలో సూపర్ డూపర్ హిట్ అయిందని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న పేర్కొన్నారు. ఏపీలో కూటమి 130 సీట్లకు పైగా సాధించబోతుందని తెలిపారు. విజయవాడలోని పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న ఆయన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుద్ధ వెంకన్న మాట్లాడుతూ%ౌ% 2019లో జగన్ ను గెలిపించేందుకు బారులు తీరిన ప్రజలు ఐదేళ్లు ఇబ్బందులు పడ్డారన్నారు. జగన్ గురించి ప్రజలు తెలుసుకుని ఈసారి ఓడించాలని కంకణం కట్టుకున్నారన్నారు. జగన్ పాలనతో విసిగిపోయిన ప్రజలు సాగనంపేలా కూటమికి ఓట్లు వేశారన్నారు. జగన్ కు ఇచ్చిన అవకాశం దుర్వినియోగం చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టారని తెలిపారు. 2019లో 79శాతం పోలైతే ప్రస్తుతం 81శాతం పోలింగ్ జరిగిందన్నారు. చంద్రబాబు నాలుగుసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఐదేళ్లల్లో అవకతవకలకు పాల్పడిన వారు ఫైళ్లు కూడా మాయం చేసేలా కుట్రలు చేస్తున్నారని, చంద్రబాబు, పవన్, మోడీ సారథ్యంలో ఏపీ అభివృద్ధి అవుతుందని ప్రజలు ఓట్లు వేశారన్నారు. చంద్రబాబు వంటి నాయకుడిని అన్యాయంగా జైల్లో పెట్టారని కక్షతో ప్రజలు జగన్ ను ఓడించాలని ఓట్లు వేశారన్నారు. సైకిల్ పై పడిన ప్రతి ఓటు చంద్రబాబును చూసి ప్రజలు వేశారనీ తెలిపారు. అభ్యర్థులను చూసి కాదు. చంద్రబాబు మళ్లీ రావాలని ఓట్లు వేశారన్నారు. రాక్షస పాలన అంతం చేసేందుకు భువనేశ్వరి, బ్రాహ్మణి కూడా ప్రజల్లోకి వచ్చారన్నారు. జగన్ కు 151 సీట్లు వచ్చినప్పుడు టీడీపీ పని అయిపోందన్నారని, కానీ చంద్రబాబు పట్టుదలతో రాష్ట్రం, ప్రజల కోసం నిలబడ్డారని గుర్తు చేశారు. నేడు మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో అధికారాన్ని అందుకుంటున్నారని చెప్పారు. నారా కుటుంబంలో ఉన్న నలుగురు చంద్రబాబు, లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి నాలుగు దిక్కులుగా మారి ప్రచారం చేశారన్నారు. చంద్రబాబును జైలుకు పంపిన ఘటనతో రాష్ట్ర ప్రజలు మొత్తం బాధ పడ్డారన్నారు. పవన్ కళ్యాణ్ కూడా అక్రమ అరెస్టుపై స్పందించి చంద్రబాబుకు మద్దతు ఇచ్చారని తెలిపారు. ఒక దొంగను తరిమి కొట్టేందుకు నిజాయతీ పరులు అందరూ ఒక్కటయ్యారని చెప్పారు. భేషరతుగా మద్దతు పలికి వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వకుండా పాత్ర పోషించిన పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు చెప్పారు. ఓటమి విషయం తెలిసి కూడా బొత్స సత్యనారాయణ మేకబోతు గాంభీర్యం పోతున్నారన్నారు. మహా కూటమికి 130కి పైగా సీట్లు వస్తాయి.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. కోటికొక్కడు అనే పదానికి అక్షర సత్యం నారా చంద్రబాబునాయుడుగా అభివర్ణించారు. అటువంటి వ్యక్తి పాలనలో ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. ప్రజలతో పాటు, ఉద్యోగస్తులు కూడా మహా కూటమికే ఓట్లు వేశారన్నారు. జగన్ ఎవరినీ వదలకుండా ఇబ్బందులు పెట్టారు. అందుకే సమయం చూశారు.. సాగనంపుతున్నారన్నారు. జగన్ ను ఓడించడానికే ఇతర రాష్ట్రాలు, దేశాల్లో స్థిరపడిన తెలుగు వారంతా తరలి వచ్చారనీ, మన రాష్ట్రం, మన ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఆరాటంతో వారంతా ఏపీకి తరలి వచ్చారని గుర్తు చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి 40వేల ఓట్లతో గెలుస్తున్నారనీ, జూన్ 4న వెలువడే ఫలితాలు చూశాక మరింత ఆశ్చర్యపోతారన్నారు.

## కౌన్సిలర్ భర్తపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి




**హైదరాబాద్:** బీఆర్ఎస్ కౌన్సిలర్ భర్త సుంకరి బాలరాజు, మరికొంత మంది కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మారణాయుధాలతో దాడిచేసి గాయపరచిన వారిని అదుపులోకి తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని, వారిపై ఎస్పీ, డీజీపీలు సుమోటోగా కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని అరెస్ట్ చేయకుండా పైగా దాడి ఘటనపై ఫిర్యాదు చేసిన వారిపైనే పోలీసులు కేసు పెట్టడం లాంటి చర్యలను ప్రజలంతా గర్విస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ వారి దాడిలో గాయపడిన సుంకరి బాలరాజును గువ్వల బాలరాజు, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ స్వగృహములో కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ... మంగళవారం పట్టపగలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ మహిళా కౌన్సిలర్ ఇంటిపై దాడి చేసి ఆమె భర్త సుంకరి బాలరాజును, అతని తమ్ములను తదితరులను విచక్షణా రహితంగా రాళ్ళతో, దుడ్డు కర్రలతో దాడి చేసి కొట్టి, ఇంటిలోని తలపులను, ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి దాదాపు 24 గంటలు గడుస్తున్నా దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకోలేదని పైగా బీఆర్ఎస్ పార్టీ వారిపై కేసులు పెట్టడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. దాడి చేసిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోకపోతే కోర్టుతో పాటు రాష్ట్ర, జాతీయ మానవహక్కుల కమీషన్‌ను ఆశ్రయించుతామని హెచ్చరించారు. డీజీపీ, ఎస్పీ ఈ విషయంలో వెంటనే స్పందించి సుమోటోగా కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని, లేకుంటే ఏ త్యాగానికైనా వెనుకాడమని కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు సుంకరి బాలరాజు, మున్సిపల్ ఛైర్మన్ ఎడ్ల నర్సింహ్మ గౌడ్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, రజక సేవా సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని నిలువున ముంచిన కాంగ్రెస్: కెటిఆర్

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . రైతులు కష్టాల కడగండ్లలో ఉన్నారని అయినా .. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు%ౌ% ప్రస్తుతం తెలంగాణ రైతాంగం దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు లు స్తంభించిపోయాయని అన్నారు. తెలంగాణ భవన్ లో నేడు ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, వ్యవసాయరంగాన్ని పర్యవేక్షించే వ్యవస్థ లేదన్నారు. కామారెడ్డి లో రైతులు రోడ్లు ఎక్కరని తెలిపారు. హమాలీ లా కొరత ఉందన్నారు. ఎన్నికలు ముగిశాయి కాబట్టి ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు మీద దృష్టి పెట్టాలని సూచించారు. తరుగు లేకుండా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒక్క దగ్గర కాదు చాలా చోట్ల ఇదే పరిస్థితి అన్నారు. రైతులు ఆందోళనలో ధర్నాలు చేస్తున్నారని తెలిపారు.
ఇరువై ఐదు,ముప్పై రోజులుగా ధాన్యం తీసుకు వచ్చిన కొనుగోలు చేయడం లేదన్నారు. తడిసిన దాన్యం,తరుగు లేకుండా ఎఫ్ సి ఐ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగి వచ్చేంత వరకు.. క్వింటాల్ కి బోనస్.. రుణమాఫీ అయ్యేంత వరకు తాము రైతుల వెంట ఉంటామన్నారు. అవసరం అయితే రైతుల కోసం ధర్నాలు, దీక్షలు నిర్వహిస్తామని,..రోడ్ల మీదకు వస్తామని హెచ్చరించారు.




ఖమ్మం,వరంగల్,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ లలో గత 4 ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలిచిందన్నారు. ఆ జిల్లాల పట్టభద్రులు గెలిపిస్తారని నమ్ముతున్నామని తెలిపారు. విద్యావంతుడు, ఉత్సాహవంతుడు రాకేష్ రెడ్డి నీ కేసిఆర్ బరిలో నిలిపారన్నారు. ఓటర్లకు మా విజ్ఞప్తి.. కాంగ్రెస్ మోసపూరిత హామీలు విన్నారు.. ఐదు నెలల పాలన లో ఎలా దగ్గా చేశారో చూశారన్నారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ అన్నారు ఏ మాట నిలబెట్టుకోలేదన్నారు. టెట్ కోసం గతంలో 4వందల ఫీజు ఉంటే.. ఐదు రెట్లు పెంచి రెండు వేలు చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు.. వసతుల కోసం నిబద్ధతతో పని చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఐదు నెలలు కాంగ్రెస్ ఎలా మోసం చేసిందో చూశారన్నారు. నల్గొండలో ఒక్క మెడికల్ కళాశాల కూడా లేకుండే.. తీసుకువచ్చింది కేసిఆర్ అని గుర్తుచేశారు.
సీఎం ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారని, నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు కెటిఆర్ . ఈ ప్రభుత్వానికి ఐదు నెలల కాలపరిమితి ముగిసిందన్నారు. మరో ఏడు నెలల కాలంలో రెండు లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారు? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నిలదీసే గొంతుక కావాలి అంటే రాజేష్ రెడ్డి నీ గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్ మెయిలర్.. ఎప్పటికప్పుడు ఎవరిని నిందిస్తాడో తెలియదన్నారు. ఆయన్ను గెలిపిస్తే మరో నయీంగా మారుతాడన్నారు. టీవీ చానెళ్లు అడ్డుపెట్టుకొని బెదిరించే మరో బ్లాక్మెయిల్ ను గెలిపించకూడదన్నారు. చిల్లర రాజకీయాల కోసం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారన్నారు.
కేసిఆర్ సమర్థవంతంగా ప్రభుత్వాన్ని నడిపారన్నారు. రేవంత్ రెడ్డి ముఖం బాగోలేక అద్దం పగలగొట్టుకున్నాట్లు ఉందన్నారు. నిన్న నారాయణ ఖేడ్ లో టీచర్ లా మీద పోలీసులు లాఠీ చార్జి చేస్తున్నారని తెలిపారు. వారు ఎన్నికల్లో పాల్గొన్నందుకు తగిన వేతనం ఇవ్వాలని అడగడం తప్పా? అన్నారు. మూడు లక్షల 89 వేల కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అప్పు అని కేంద్రం చెప్పిందన్నారు. ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ ప్రచారం చేసిందన్నారు. అప్పు అనేదే తప్పు అన్నట్లు ప్రచారం చేసిన కాంగ్రెస్ సన్నాసులు ఇప్పుడు అప్పులు ఎందుకు చేస్తున్నారు.

**రాహుల్ జీ... ప్రేమ పంచడం అంటే ఇదేనా**

'రాహుల్ గాంధీ గారూ! మీరు చెప్పే ప్రేమను పంచడం అంటే ఇదేనా?' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. అచ్చంపేటలో బుధవారం బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ శ్రేణులు దాడులకు పాల్పడ్డారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ శ్రేణులు బీఆర్ఎస్ నేతలపై దాడి చేస్తున్న ఘటనకు సంబంధించిన వీడియోను ఆయన జత చేశారు. 'నిన్న అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ గూండాల దాడిలో స్థానిక పోలీసుల ప్రేక్షక పాత్ర చూడండి' అంటూ ఆరెస్పీ తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ ఓ ట్వీట్ చేశారు. దీనిని కేటీఆర్ రీట్వీట్ చేశారు.
'మీరు చెప్పే 'ప్రేమను పెంచడం' అంటే ఇదేనా రాహుల్ జీ' అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రశ్నించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో కేటీఆర్ ఒక పోస్ట్ పెట్టారు. కాంగ్రెస్ నేతలు అధికార దుర్వినియోగంతో ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. ఈ దాడులు, దుర్భాషల్లో పోలీసులు కూడా భాగస్వాములు కావడం సిగ్గుచేటని కేటీఆర్ మండిపడ్డారు. దాడికి పాల్పడిన గూండాలపై, ప్రేక్షకపాత్ర వహించిన పోలీసులపై చర్యలు తీసుకోకపోతే తాము మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామంటూ తెలంగాణ డీజీపీ ని టాగ్ చేశారు. తాము కచ్చితంగా న్యాయాన్ని గెలిపించుకుంటామని పేర్కొన్నారు.